క్లుప్తంగా

ఆర్థిక సాయం



కన్నాయిగూడెం: మండల కేంద్రానికి చెందిన గిరిజన మత్స్యకారుడు రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ సోమవారం పరామర్శించి 50 కేజీల బియ్యం, రెండు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

నేషనల్ అవార్డు అందజేత



ఏటూరునాగారం: కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన గోస్కుల రాంబాబు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నాడు. ఆదివారం ఢిల్లీలోని అంబేడ్కర్ పంచాక్షరి క్షేత్రంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ దళిత సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌పీ సుమనాక్షర్ చేతుల మీదుగా రాంబాబు అవార్డును అందుకున్నారు.

బాలాజీకి..



వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన ఇర్ప బాలాజీ సోమవారం ఢిల్లీలో అంబేడ్కర్ ఫెలోషిప్ పురస్కారాన్ని దళిత సక్షేమ సంఘం ఆల్ ఇండియా అధ్యక్షుడు ఎస్‌పీ ఎస్‌పీ సుమనాక్షర్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ అవార్డు తీసుకోవడంపై పలువురు అభినందించారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని బరిగలానిపల్లికి గ్రామానికి చెందిన కాయిత సమ్మక్క మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ సోమవారం పరామర్శించారు. సమ్మక్క మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాంద్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, కుమారస్వామి, అజ్జు, కొమురయ్య, రాజమౌళి, రాజేష్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

టేకుమట్ల: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఆరు నుంచి 10వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ బోధించేందుకు తాత్కాలిక పద్ధతిలో పని చేసేందుకు మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ స్వప్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత డిగ్రీ బీఎడ్ పూర్తి చేసి, టెట్ క్వాలిఫై అయిన వారు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు నేడు, రేపు (మంగళ, బుధవారం) కస్తురిబా బాలికా విద్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు.

క్రీడా మైదానం పరిశీలన

కాటారం: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల కళాశాల క్రీడా మైదానాన్ని ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి సోమవారం పరిశీలించారు. నేటి (మంగళవారం) నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల పీడీ, పీఈటీలు క్రీడా పోటీల పర్యావేక్షణలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం క్రీడా మైదానాన్ని స్థానిక గిరిజన కళాశాల, ప్రభుత్వ పాఠశాల పీడీ, పీఈటీలతో చర్చించారు.

సన్మానం



రేగొండ: కొత్తపల్లిగోరి మండలానికి నూతన మండల విద్యాధికారిగా సట్యూరి రాజు ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో సోమవారం మండల పీఆర్టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు దుస్స సధాకర్, ప్రధాన కార్యదర్శి కొమ్మిరెడ్డి మధుకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత, ఉపాధ్యాయులు కృష్ణ, రంజాన్, భిక్షపతి, రఘు, నవీన్ పాల్గొన్నారు.

బంక్‌లో నో స్టాక్

సకాలంలో డీడీ చెల్లించక పోవడంతో సమస్య

- ఏజెన్సీలో అధికారుల ఇష్టారాజ్యం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



నో స్టాక్ బోర్డుతో దర్శనమిస్తున్న ముప్పనపల్లి వద్ద ఉన్న జీసీసీ పెట్రోల్ బంక్

కన్నాయిగూడెం: మండలంలో పెట్రోల్ బంక్ ఉన్నా.. వాహనదారులకు ఇంధన సమస్యలు తీరడం లేదు. మండలంలోని ముప్పనపల్లి వద్ద జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బంక్‌లో వారంలో నాలుగు రోజులు నోస్టాక్ బోర్డులతోనే వాహనదారులకు దర్శనమిస్తోంది. మండలంలో ఒకటే బంక్ కావడంతో ఇక్కడికి వచ్చిన వాహనదారులకు నిరాశనే మిగులుతోంది. చేసేది ఏమిలేక పక్కనే బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారి వద్ద పెట్రోల్, డీజిల్ తీసుకోని వారి అవసారాలను తీర్చుకుంటున్నారు. అదే అదునుగా తీసుకుంటున్న వ్యాపారస్తులు వినియోగాదారుల వద్ద నుంచి అదనంగా లీటర్ రూ.20 నుంచి రూ.30 తీసుకోని సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైన ఇంత రేటు ఏమిటని ప్రశ్నిస్తే మీ ఇష్టం ఉంటే కొనండి లేకపోతే లేదని వారినే బనాయిస్తున్నారు. చేసేదేమిలేక అదనంగా డబ్బులు ఇచ్చి కొనకతప్పడంలేదని పలువురు వాపోతున్నారు.

జీసీసీ సిబ్బంది లోపంతోనే..

మండలంలో ఉన్న ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకోని జీసీసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముప్పనపల్లి వద్ద పెట్రోల్ బంక్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. కానీ అధికారుల ముందు చూపు లేకపోవడంతోనే నోస్టాక్‌తో దర్శనమిస్తోంది. గడిచిన వారంలో రెండు రోజుల నుంచి బంక్‌లో పెట్రోల్, డీజిల్ లేకుండా నిరుపయోగంగా మారింది. స్టాక్ చివరి దశకు రాకముందే స్టాక్ కోసం ముందుగా డీడీలు తీస్తే స్టాక్ చేరుకుంటుంది. కానీ జీసీసీ నిర్వహణ అధికారులు స్టాక్ పూర్తిగా అయిపోయినాక ఒకటి, రెండు రోజుల అనంతరం డీడీలు తీయ్యడంతో స్టాక్ రావడం లేటవుతున్నట్లు సమాచారం. ఇప్పటికైన ముందస్తు డీడీలు తీసి స్టాక్ అయిపోకముందే తెచ్చి మండలంలోని వాహనదారులకు పెట్రోల్, డీజిల్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్టాక్ ఉండేలా చూడాలి



ముప్పనపల్లిలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో వారంలో నాలుగు రోజులు పెట్రోల్, డీజిల్ ఉండటం లేదు. ఎప్పుడు వెళ్లిన లేదంటు బోర్డులు పెడుతున్నారు. బయట పోయించడంతో రూ.20 నుంచి 30 అదనంగా తీసుకుంటున్నారు. బంక్‌లో పెట్రోల్ ఉంటే డబ్బులు ఆదా అవుతాయి. అధికారులు చొరవ తీసుకోని స్టాక్‌ను ఎప్పుడు ఉండే విధంగా చూడాలి.

– నరెడ్ల అశోక్, ముప్పనపల్లి బీఆర్ఎస్ యువ నాయకుడు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ నాయక్



మాట్లాడుతున్న పోరిక గోవింద్ నాయక్

ములుగు: గ్రామ పంచాయతీలకు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు పోరిక గోవింద్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాత బిల్లులను చెల్లించి పంచాయతీలకు నిధులు కేటాయించాలని కోరుతూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ వేదికగా వారి సమస్యలను చెప్పుకునేందుకు వెళ్తుండగా ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. చేసిన పనులకు బిల్లులు అడిగితే అరెస్టులు చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య పాప, పవన్ కుమార్, తిరుపతి, రాజన్న, మంజుల, బాబురావు తదితరులు ఉన్నారు.

జాతీయ సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను సన్మానిస్తున్న ఎస్సై తాజొద్దీన్

ఏటూరునాగారం: మండలంలోని రామన్నగూడెం జెడ్పీహెచ్ఎస్ నుంచి రక్షిత, మైథిలి జాతీయ స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన 51వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్‌ఫేర్‌లో 'ఇంటలిజెంట్ ఆల్కహాల్ డిడక్షన్ వెహికల్ అలర్ట్ సిస్టం ఫర్ డ్రైవర్స్' అనే ఎగ్జిబిట్‌ను విద్యార్థులు ప్రవేశపెట్టారు. అధికారుల పరిశీలనలో ఈ ఎగ్జిబిట్ జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఈనెల 25 నుంచి 31 వరకు హర్యానాలో నిర్వహించే జాతీయ సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థులు హాజరుకానున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై తాజొద్దీన్ సోమవారం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి పోలీస్‌స్టేషన్ లో విద్యార్థులను సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని బయోసైన్స్ ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ రెడ్డి, ఎంఈఓ కొయ్యడ మల్లయ్యలను అభినందించారు.

హమాలీ ఖర్చులను ప్రభుత్వమే భరించాలి

గుండబోయిన చంద్రయ్య



మాట్లాడుతున్న చంద్రయ్య

ములుగు రూరల్ : రైతులు పండించిన పంటలకు హమాలీ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర రైతు సంఘం అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ కోశాధికారి గుండబోయిన చంద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని శ్రీనగర్, మల్లంపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు మౌళిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు కాంటాలకు ధరలను నిర్ణయించాలని అన్నారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని సమీప మిల్లర్లను కలిసి మాట్లాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కామ రవి, రాజన్న, సాంబయ్య, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వెంకటాపురం(కె): తనిఖీ చేస్తున్న పోలీసులు



వెంకటాపురం(ఎం)లో..

వెంకటాపురం(కె): మండలంలోని శాంతినగర్ గ్రామశివారుల్లో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మావోయిస్టుల బంద్ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు మండలంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి, వాజేడు, ఏటూరునాగారం మండలాల నుంచి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా తారసపడితే వారి వద్ద నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. తనిఖీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు

వెంకటాపురం(ఎం): మావోయిస్టుల బంద్ నేపథ్యంలో మండలంలో వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై జక్కుల సతీష్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులను విచారించి వదిలిపెట్టినట్లు వెల్లడించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

పరికరాలు పంపిణీ చేయాలి



ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన మత్స్యకారుల నాయకులు

ఏటూరునాగారం: గిరిజన మత్స్యకారులకు ఐటీడీఏ ద్వారా చేపలు పట్టే పరికరాలను పంపిణీ చేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రాకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ములుగు జిల్లాలోని తొమ్మిది ఏజెన్సీ మండలాల్లో 27 గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారుగా 700 మంది సభ్యులు ఆయా చెరువుల్లో చేపలు పట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఐటీడీఏ ద్వారా వలలు, తెప్పలు, రిఫ్రిజిరేటర్స్ యంత్రాలు, నావలు, ద్విచక్ర వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో బందాల సొసైటీ అధ్యక్షుడు గుమ్మడి ఎరయ్య, ఆలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



ములుగు: రోగులకు పండ్లు అందజేస్తున్న నాయకులు



గోవిందరావుపేట: సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో నాయకులు

ములుగు: జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచి పెట్టారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్ పాషా మాట్లాడుతూ.. రాష్ట్రం ఇచ్చి తెలంగాణ ప్రజల కలను నిజం చేసిన వ్యక్తి సోనియా గాంధీ అన్నారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బలాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి ఉన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ములుగు: సోనియాగాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు



వాజేడు: సమ్మె నోటీసు ఇస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు



ఎస్ఎస్‌తాడ్వాయి: నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

ఎస్ఎస్‌తాడ్వాయి: సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విద్యా వనరుల కేంద్రం ఎదుట మధ్యాహ్న విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులతో పాటు మండల కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఎంఆర్సీ సిబ్బందిని వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

సోనియాగాంధీ చిత్ర పటానికి వినతి

ములుగు: సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగవ రోజులో భాగంగా సోమవారం సోనియా గాంధీ చిత్ర పటానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షణ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కారించాలని, లేదంటే నేటి నుంచి సమ్మె బాట పడతామని హెచ్చరించారు. కరుణాకర్, కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వసంతలక్ష్మి, రాజేశ్వరీ, అనిత, తిరుమల, చిరంజీవి, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల సమగ్ర శిక్షా అభియన్ ఉద్యోగులు ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లుకు సోమవారం సమ్మె నోటీస్ అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేటి(మంగళవారం) నుంచి సమ్మె బాట పడునున్నట్లు పేర్కొన్నారు. దావూద్, నరేష్, వెంకటేశ్వర్లు, శ్రీను, సత్యనారాయణ ఉన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య సెంటర్ సందర్శన



రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న విపిన్‌కుమార్

వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్‌నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్యూఎఎస్) స్టేట్ కన్సల్టెంట్ విజయలక్ష్మితో కలిసి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విపిన్‌కుమార్ సందర్శించారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ పొందడానికి సెంటర్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. సెంటర్‌లోని రిజిస్టర్లను, మందుల నిల్వలను తనిఖీ చేసి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కాపౌండ్ వాల్, ఎలక్ట్రీసిటీ, వాటర్ సప్‌లై పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్‌కుమార్, పోషకాహార జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ఇన్‌చార్జ్ డీపీఓ చిరంజీవి, జిల్లా క్వాలిటీ మేనేజర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం



బాలాజీనగర్‌లో సర్వే చేస్తున్న అధికారులు



చల్వాయిలో సర్వే చేస్తున్న గ్రామ కార్యదర్శి

గోవిందరావుపేట: ఇందిరమ్మ ఇళ్ల సర్వే మండలంలో ప్రారంభమైంది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల యాప్ అందుబాటులోకి వచ్చింది. సర్కార్ అందించే ఇళ్ల కోసం లబ్ధిదారులను ఈ యాప్ ద్వారానే గుర్తిస్తారు. మండలంలో చల్వాయి, బాలాజీ నగర్, పస్రా, రాంనగర్, దుంపెల్లిగూడెం, గోవిందరావుపేట గ్రామ పంచాయితీల్లో సర్వే చేస్తున్నారు. అధికారులు, సర్వేయర్లతో కలిసి గ్రామాల్లో దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా 9732 మంది దరఖాస్తులు చేయగా, అందులో ఆహార భద్రత కార్డుతో పోలినవి కూడా ఉన్నాయి. లబ్ధిదారుల గుర్తింపులో భాగంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుదారుల ఇంటికి వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వేను ఆయా జీపీ కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

టేకుమట్ల: విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని వెలిశాలలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు పోతుగంటి లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఇంట్లోని ఫ్యాన్ నుంచి మంటలు వచ్చి ఇంటి పైకప్పుకు అంటుకుందని తెలిపారు. వెంటనే స్పందించిన స్థానికులు ఆర్పేందుకు ప్రయత్నించినా మంటలు వ్యాపించడంతో ఇంట్లోని రూ.10వేల నగదు, 18తులలా వెండి పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. సమాచారం అందుకున్న ఆర్ఐ సంతోష్‌కుమార్ సంగటనా స్థలానికి చేరుకుని పంచనామా చేశారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



చిట్యాల: పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను వరంగల్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రవ్వ జగదీశ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కొడెపాక రఘుపతి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 50 పాఠశాలలకు ఆల్‌ఇన్ వన్ బుక్స్ రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారి సాయంతో అందించడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగా మండలంలోని గోపాలపూర్, చిట్యాల ఉన్నత పాఠశాలాలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారబోయిన మహేందర్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.